TIMES OF VARTHA (08-09-2025)_times of varha main (13-2).qxd 9/8/2025 7:03 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక


ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 08 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 40 పేజీలు 08 వెల : 6/-


## ఏపీ లిక్కర్ కేసులో తాజా ట్విస్ట్ లు..!

- హైకోర్టు కీలక నిర్ణయం..!






# రేవంత్‌రెడ్డి వరాల జల్లు

## హైదరాబాద్‌లో కొత్త మార్పులు

హైదరాబాద్ : హైదరాబాద్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. మంచినీటి సరఫరా నెట్ వర్క్ ను మరింత బలోపేతం చేయడానికి, వేగంగా విస్తరిస్తున్న శివారు ప్రాంతాల అవసరాలను తీర్చడానికి 8,858 కోట్ల రూపాయల వ్యయంతో గోదావరి నీటి తరలింపు పథకాలను ప్రారంభించను న్నారు. ఫేస్-2, ఫేస్- 3 ఇందులో ఉన్నాయి. హైదరాబాద్ కోర్ సిటీతో పాటు శివారు ప్రాంతాలకూ మంచినీటి తరలింపు మరింత సులభతరమౌతుంది. గోదావరి మంచినీటి పథకం రెండు, మూడుదశల కోసం 7,360 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కింద మల్లన్నసాగర్ జలాశయం నుండి 20 టీఎం సీల నీటిని తీసుకుంటారు. ఇందులో 2.5 టీఎంసీలను మూసీ నది పునరుజ్జీవనం కోసం





ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లకు మళ్లిస్తారు. మిగిలిన 17.5 టీఎంసీలు హైదరా బాద్ మంచినీటి అవసరాలకు ఉపయోగపడ తాయి. ఈ క్రమంలో ఏడు మధ్యస్థ సరస్సుల ను కూడా గోదావరి

మిగతా 7లో..

# ఆ ప్లాన్‌తో

## ప్రజాక్షేత్రంలోకి కేటీఆర్!

హైదరాబాద్ : రాష్ట్రంలో కవిత ఎపిసోడ్ తో బి ఆర్ ఎస్ పార్టీ మరింత దారుణంగా తయార యింది. ఈ సమయంలో బిఆర్ఎస్ పార్టీకి జవసత్వాలు నింపడంతో పాటు, కవితకు చెక్ పెట్టడానికి, ప్రత్యర్థి పార్టీలకు సైతం వెన్నులో వణుకు పుట్టించడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో గత వారం రోజులుగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో పార్టీ అధినేత కెసిఆర్ తో కేటీఆర్ మంతనాలు జరిపినట్టు తెలుస్తోంది. రంగంలోకి కేటీఆర్ ప్రస్తుత పరిస్థితులలో పార్టీని బలోపేతం చేయడం పైన దృష్టి సారించాలని కేసీఆర్ కేటీఆర్ కు సూచించి నట్టు సమాచారం. ఈ క్రమంలోనే మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలోనూ పర్యటనలు చేయాలని రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. పార్టీ నుండి



కవితను బహిష్కరిం చిన తర్వాత పార్టీలో చోటు చేసుకున్న సంక్షో భాన్ని తొలగించడానికి, పార్టీ క్యాడర్లో నెలకొ న్న గందరగోళాన్ని తగ్గించడానికి కేటీఆర్ రంగంలోకి దిగుతున్నట్టు సమాచారం. ప్రజా క్షేత్రంలోకి కేటీఆర్.. మతలబు ఇదే ముఖ్యంగా పార్టీ నుండి

మిగతా 7లో..

# జీఎస్టీ 2.0తో ఆదాయ లోటు ఉండదు

### ద్రవ్య లోటునూ కట్టడి చేస్తాం

### ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్



న్యూఢిల్లీ: జీఎస్టీటీ రేట్ల సవరణతో కేంద్ర ప్రభుత్వ ఆదాయానికి, ద్రవ్య లోటుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ స్పష్టం చేశారు. రేట్ల తగ్గింపుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని (2025-26)కి అం చనా వేసిన రూ.48,000 కోట్ల ఆదాయ లోటు ను.. పెరిగే వినియోగం, జీడీపీ వృద్ధి రేటు భర్తీ చేస్తాయన్నారు. దాంతో ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్య లోటును జీడీపీలో 4.4 శాతం వద్ద కట్టడి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుం దన్నారు. జీఎస్టీటీ తాజా సంస్కరణలతో ఈ ఆర్థిక సంవత్సరానికి లక్ష్యంగా పెట్టుకున్న 6.3-6.8 శాతం జీడీపీ వృద్ధి రేటు లక్ష్యాన్నీ అధిగమించే అవకాశం ఉందని ఆర్థిక మంత్రి సీతారామన్ అన్నారు.

# జిన్ పింగ్ తో ట్రంప్ భేటీ

### మోదీ దూకుడుకు మోకాలడ్డు..!!

న్యూఢిల్లీ : అడ్డు అదుపులోని టారిఫ్ లతో భారత్ సహా అన్ని దేశాలనూ బెంబేలెత్తిస్తోన్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. రష్యాను బద్ధశత్రు వుగా పరిగణిస్తోన్నారు. ఆ దేశంతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న.. ప్రత్యేకించి-క్రూడాయిల్ కొనుగోలు చేస్తోన్న దేశాలన్నింటి పైనా విరుచుకుపడుతున్నారు. కొరడా ఝుళిపి స్తోన్నారు. ఈ క్రమంలో భారత్ పై ఇప్పటికే ఎకాఎకిన 50 శాతం అదనపు టారిఫ్ లను విధించారు డొనాల్డ్ ట్రంప్. తొలుత-25 శాతంతో సరిపెట్టుకున్నాడను కున్నప్పటికీ-ఆ తరువాత తాజాగా మరో 25 శాతం అదనపు వడ్డింపులు వడ్డించారు. ఫలితంగా 50 శాతం టారిఫ్ భారం భారత్ పై పడింది. ఈ టారిఫ్ అనంతరం అంతర్జాతీయ కీలక పరిణామాలు



చోటు చేసుకుంటూ వస్తో న్నాయి. చైనా, రష్యాలతో దోస్తీని పెంపొం దించుకుంది భారత్. ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో అడుగుపెట్టారు. ఆ దేశాధ్యక్షుడు గి జిన్ పింగ్ తో సమావేశం అయ్యారు. ఫలితంగా భారత్-అమెరికా సంబం ధాల మధ్య ఉద్రిక్తతలు చో టు చేసుకున్నాయి. ఈ పరిణామాల మధ్య డొనాల్డ్ ట్రంప్.. త్వరలో గి జిన్ పింగ్ తో సమావేశం కానున్నారు. ముఖాముఖి భేటీ ఇది. దీనికోసం ట్రంప్..

మిగతా 7లో..

### విరుచుకుపడుతోన్న రష్యా

# రాత్రికి రాత్రి అతి భీకర దాడి



## యూరియా గోస అన్నదాతలకు

# తప్పని అవస్థలు



హైదరాబాద్ : మండలంలో ఆగ్రో రైతు సేవా కేంద్రాలు నాలు గు ఉ ండగా అందులో మూడు కులకచర్లలో ఒకటి ము జాహిద్‌పూర్‌లో ఉ న్నాయి. చౌడాపూర్ మండలంలోని మరికల్‌లో ఒక రైతు ఆగ్రోసేవా కేంద్రం ఉన్నది. ప్రభుత్వం రైతు ఆగ్రోసేవా కేంద్రాలకు కూడా చాలీచాలని యూరియా సరఫరా చేయడంతో అక్కడి నిర్వాహకు లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ రైతు ఆగ్రో సేవా కేంద్రానికి యూరియా రాగా.. అక్కడ రైతులు గంటలపా టు నిరీక్షించి బస్తాలను తీసుకెళ్లారు. గత పదేండ్లలో లేని సమస్య ఇప్పు డేందుకు వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి అన్నదాతలను సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేస్తున్నారు. మండలంలో యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందిపడుతున్నాం. గత వారం రోజులుగా తిరుగుతున్నా ఎరువు దొరకడంలేదు. గత కేసీఆర్ హయాంలో ఎరువు సమృద్ధిగా దొరికింది. ఇప్పుడేమో దాని కోసం పొలాలను వదిలి రోడ్డెకాల్సిన దుస్థితి వచ్చింది. ఇకనైనా అన్నదాతల ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలి.

# గురుకులాలంటే ఎందుకంత చిన్నచూపు..

- సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేర డం శోచనీయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు అన్నారు. విష జ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురిం చిందని విమర్శించారు. గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి అని హరీశ్‌రావు విమర్శి ంచారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించమని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నేనే ఇక నుంచి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని విమర్శిం చారు. కల్తీ ఆహా రం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాట లయ్యాయయని అన్నారు. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని హరీశ్‌రావు విమర్శించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024కి

మిగతా 7లో..



## ఆసియా విజేత భారత్

### ఫైనల్లో దక్షిణ కొరియాపై గెలుపు

### హాకీ ఆసియా కప్ 2025

రాజ్‌గిర్ (బిహార్) : ఆసియా కప్ హాకీలో ఎనిమిదేండ్ల టైటిల్ నిరీక్షణకు తెరపడింది. ఆదివారం బిహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన మెన్స్ హాకీ ఆసియా కప్ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ దక్షిణ కొరియాపై 4-1తో భారత్ ఘన విజయం సాధించింది. రికార్డు స్థాయిలో నాల్గో సారి ఆసియా కప్ చాంపియన్‌గా నిలిచిన టీమ్ ఇండియా..2026 హాకీ ప్రపంచకప్‌కు అర్హత సాధించిన తొలి ఆసియా జట్టుగా నిలిచింది. 2003, 2007, 2017 ఆసియా కప్ విజేతగా నిలిచిన భారత్ 2025లోనూ టైటిల్‌ను కైవసం చేసుకుంది. గ్రూప్ దశ నుంచి అజేయ రికార్డుతో చెలరేగిన హాకీ ఇండియా.. అజేయ చాంపియన్‌గా అవతరించింది. ఫైనల్లో ఆట మొదలైన తొలి నిమిషంలోనే గోల్ కొట్టిన సుఖ్‌జిత్ సింగ్ భారత్‌ను 1-0తో ముందంజలో నిలిపాడు. దిల్‌ప్రీత్ సింగ్ 28వ, 45వ నిమిషంలో కండ్లుచెదిరే ఫీల్డ్ గోల్స్ నమోదు చేయటంతో మూడో క్వార్టర్ ఆట ముగిసేసరికి భారత్ 3-0తో. నిలిచింది. 50వ నిమిషంలో రోహిదాస్ అమిత్ పెనాల్టీ కార్నర్‌ను గోల్ మలిచి భారత్ ఆధిక్యం 4-0కు పెంచాడు.

# మావోయిస్టు అరుణ్ అరెస్టు

- హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్న ఛత్తీస్‌గఢ్ పోలీసులు



హైదరాబాద్, సెప్టెంబర్ 7 : తెలంగాణ పోలీ సులకు తెలియకుండా ఛత్తీస్‌గఢ్ పోలీసులు రహస్యంగా మావోయిస్టు శంకర్ అలియాస్ అరుణ్ ఎర్ర మిచాను అరెస్టు చేశారు. ఛత్తీస్ గఢ్‌లోని బండేపారాకు చెందిన శంకర్‌పై.. మహారాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల రివార్డు ప్రకటించింది. 2023 నవంబర్‌లో కోవర్టు పేరుతో కపేవన్‌ను హత్య చేయడంతో శం కర్‌పై కేసులు నమోదయ్యాయి. అప్పట్నుంచి శంకర్ అరెస్టుకు పోలీసులు ప్రయత్నిస్తుండగా ఈ నెల 4న అదుపులోకి తీసుకున్నారు. అత డికి కోర్టు 4 రోజుల రిమాండ్ విధించింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
08-09-2025


## కనులవిందుగా బొజ్జగణపయ్య నిమజ్జన శోభయాత్ర.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండలం వివిద గ్రామాలతోపాటు మాక్లూర్ కేంద్రంలో, బొజ్జగణపయ్య నిమజ్జన శోభయాత్ర ఘనంగా కనుల విందుగా జరిగింది. వినాయకచవితి నుండి వినాయకన వరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకొని, గత 11 రోజులుగా ప్రజలు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి శనివారం,వినాయకుప్రతి మనలను ప్రత్యేక వాహనాల్లోచేర్చి, మంగళ హార తులు, డప్పు చప్పుల్లు, డిజే పాటలతో డాన్సులు చేస్తూ ఆదివారం 10- 00 గంటల వరకు గోదావరి గంగమ్మ ఒడికి, దగ్గరలో ఉన్న చెరువులలోకి చేర్చారు.వినాయకమండపాల వద్ద భక్తులు ఉదయంనుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయక మండపాలలో, వినా యకుని వద్ద ఏర్పాటు చేసిన లడ్డులను, అయాకమిటీలు వేలంపాటనిర్వహించారు. భక్తులు పోటీపడి వాటిని దక్కించుకున్నారు. మహిళలు,యువతులు, చిన్నారులు కోలాటం. నృత్యాలలో మునిగి తేలారు.యువకులు డీజె బాక్సుల పాటలకు నృత్యలుచేస్తు రంగులు చల్లు కున్నారు. పోలీసులు ఎలాంటి అవంచనియా సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తూ నిర్వ హించారు.గ్రామ సెక్రెట్రీలు,విద్యుత్ శాఖవారితో కలిసి ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశారు.

## మెడికల్ క్యాంపు నిర్వహించిన రామకృష్ణ మఠం

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/భిక్కనూర్



కామారెడ్డి పట్టణ కేంద్రంలో వరద ముంపు కాలనీలో రామకృష్ణ మఠం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది .ఇట్టి మెడికల్ క్యాంపులో హైదరా బాదు నుండి డాక్టర్, ఆన్ చల్ శ్రీవత్సవ, డాక్టర్ అచిన్గోయల్ వారి ఆధ్వర్యంలో బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వాలాంటిర్లు వసంత్ జాదవ్, నాగేశ్వరావు, రాజేంద్ర ప్రసాద్ పాల్గొనడం జరిగింది. దాదాపు 80 మంది భాదితులకు మందులు అందజేయడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన రామకృష్ణ మఠం వారికి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు






టైమ్స్ ఆఫ్ వార్త- సూర్యాపేట

వానాకాలం పంటలు పండక ముందే రైతులు కష్టాల్లో కూరుకుపోతున్నారు. జిల్లాలోని తిరుమలగిరి నాగారం, జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, నూతనకల్ సహా పలు మండలాల్లో యూరియా కోసం రైతులు లైన్లలో నిలబడి అవస్థలు పడుతున్నారు. క్యూలో చెప్పులు పెట్టి తమ వంతు రాకపోతే రాత్రింబగళ్లు షాపుల వద్దే గడుపుతున్నారు.

### సమయంలో ఎరువు రాకపోతే పంటలు ఎండిపోతాయి

రైతులు చెబుతూ.. "మొదటి విడతలో డీఏపీ వేసాం. రెండో విడత యూరియా లేక పంటలు ఎండిపోతున్నాయి. అప్పులు చేసి సాగు చేస్తున్నాం. యూరియా దొరకకపోతే పంట దిగుబడి రాదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రైవేటు షాపుల దందా

మరోవైపు కొంతమంది పెస్టిసైడ్స్ షాపులు యూరియా కొరతను సాకుగా చూపి, ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. "ఒకటి రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు. కొన్ని చోట్ల పురుగుమందులు కూడా బలవంతంగా కొనిపిస్తున్నారు" అంటూ మండిపడుతున్నారు.

### అధికారుల నిర్లక్ష్యం

"పత్రికల్లో రైతుల గగ్గోలు వస్తున్నా అధికారులు చీమకుట్టినట్టు కూడా కదలడం లేదు. ప్రైవేటు వ్యాపారులు అధికారులను మామూల్లతో కొని దందా చేస్తున్నారు" అని రైతులు వాపోయారు.

### తక్షణ చర్యలు తీసుకోవాలి

"ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మంత్రులు ముందుకు వచ్చి యూరియా నిల్వలు పెంచాలి. లేకపోతే పంటలు నష్టపోతాయి. రైతు బ్రతికేది ఎట్లా?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కొన్ని మండలాల్లో రైతులు ధర్నాలు, రోకోలు చేసినా సమస్య ఇంకా అలాగే ఉందని వాపోతున్నారు.

## అద్వాన్నమైన తుంగతుర్తి మెయిన్ రోడ్లు గుంతల మయం దురుస్థితి...

### సీఎం స్పందన నేడు అధికారుల పరిశీలన...

### తక్షణమే పనులు మొదలు పెడతామని అధికారులు తెలిపారు...

### తుంగతుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో రోడ్డు అద్వానంగా తయారైందని దీనిపై సీఎం రేవంత్ రెడ్డికి టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్ ఇటీవల విన్నవించారు.ఈ సంద ర్భంగా శనివారం ఈ.ఎన్.సి డిపార్ట్మెంట్ వారు సూర్యాపేట జిల్లా ఆర్.అండ్ బి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో నేడు తుంగతుర్తి మండల కేంద్రంలోని రోడ్డును పరిశీలించి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అన్నెపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మెయిన్ సెంటర్ అద్వాన్నంగా తయారైందని స్థానిక వాహన దారులకు ప్రయాణికులకు రోడ్డుపై ప్రయాణించాలంటేనే భయ పడుతున్నారని ప్రయాణికులకు గాయాలు అయిన ఘటన ఎన్నో ఉన్నాయని ఆయన తెలియజేశారు. 2024లో ఈ మెయిన్ రోడ్డు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు చేసిన ప్పటికీ కూడా ముందుకు రాని పరిస్థితి ఉందని అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో కోర్టుకు హాజరు కావలసిన క్లైంట్ ఇటీవల రోడ్డుపై పడి గాయాలయి బురద బట్టలతో కోర్టుకు రాగా జడ్జి ఆరా తీయగా ఈ విషయాన్ని తెలిపారు. తుంగతుర్తి రోడ్లపై స్పందించాలని జడ్జి కూడా ప్రభుత్వానికి సూచించారని తెలిపారు. ఈ విషయంపై బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పందించి సీఎం రేవంత్ రెడ్డికి, ఆర్.అండ్.బి మంత్రి కి, ఆర్.అండ్.బి సి.ఈ కి, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తికి విన్న వించమన్నారు. వారు వెంటనే స్పందించారని. అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఈరోజు వచ్చి త్వరి తగతిన పనులు ప్రారంభి స్తామని తెలియజేశారని తెలిపారు. నాలుగు రోజుల్లో స్పందించ కపోతే మళ్లీ సీఎం, మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని దీనిపై ఎంతవరకైనా వెళ్లి పోరాడు తామని అన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.డి సీతారామయ్య, డి.ఈ పద్మావతి, ఏ.ఈ యుగంధర్, కాంట్రాక్టర్ రామ్మోహన్ రావు, తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంక టేశ్వర్లు, సెక్రటరీ రవికుమార్, మొగల్ గాని వంశీ, నాగరాజు, తెలంగాణ సామాజిక న్యాయవేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సురేష్, మొగలగాని వంశీ, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర నాయకులు కొండ రాజు, కాంగ్రెస్ నాయకులు అజయ్, కటకం సూరయ్య, బత్తుల జలంధర్, మాచర్ల అనిల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఐటియు ఓటింగ్ లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలి

### రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలి

### 35 శాతం లాభాల వాటా ప్రకటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కల పై కార్మికులు తమ అభిప్రాయాన్ని తెలిపేందుకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటింగ్ లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, వారి అభిప్రాయాన్ని తెలియ జేయాలని యూనియన్ ఏరియా అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు కోరారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సిఐటియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11, 12న సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, విభాగాల్లో సొంత ఇంటి కలపై నిర్వహించు ఓటింగ్లో కార్మికులు పాల్గొని, వారి అభిప్రాయాన్ని తెలియజేయాలని, అదేవిధంగా సెప్టెంబర్ 15న జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నా ను సైతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణికి ఎన్ని కోట్లు లాభాలు వచ్చాయో ప్రకటించి, అందులో నుండి కార్మికులకు వెంటనే 35 శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. పెర్క్స్ పై ఐటీ మినహాయించాలని, మారుపేరులు సరి చేయాలని కోరారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. క్లరికల్ పరీక్షల త్వరగా నిర్వహించాలని, పదోన్నతి పాలసీ మార్చాలని, తదితర సమస్యలపై సిఐటియు చేయు ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సిఐటియు తీసుకునే కార్యక్రమాలు ఓర్వలేని కొన్ని కార్మిక సంఘాలు అబద్ధపు ప్రచారాలు చేస్తూ, కార్మికుల తప్పుదోవ పట్టిస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని కోరారు. హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ రంభ, ఊర్వశి అనే పేర్లతో కార్మిక సమస్యలు కించపరిచే విధంగా మాట్లాడడం సరైనది కాదని, అటువంటి వాటిని మానుకోవాలని సూచించారు. వారి ఎజెండా ఏదో వారు కార్మికులకు తెలియజేస్తూ, ప్రచారం నిర్వహించు కోవాలి కానీ సిఐటియు తీసుకునే నిర్ణయాలకు వ్యతిరేకంగా మాట్లాడడం సరైనది కాద న్నారు. ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. సిఐటియు ఆధ్వ ర్యంలో నిర్వహించే కార్యక్రమాలలో సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామగిరి రామస్వామి, ఏ రమేష్,కె సంజీవ్,డి సురేష్,మల్లేష్,కుమారస్వామి,తాజుద్దీన్,ఎన్ శ్రీధర్,ఆదర్శ్ లు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కదిలాలి

### కవి, లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్ :



ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం (సెప్టెంబర్ 8) సందర్భంగా కవి, లెక్చరర్ ఉమాశేషారావు వైద్య మాట్లాడుతూ "అక్షరాస్యతే అభివృద్ధికి ప్రథమ సోపానం. చదువు వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కలిగించి, ఉపాధి అవకాశాలను పెంచుతుంది. సమాజంలో సమానత్వం, పేదరిక నిర్మూలనకు విద్య తప్పనిసరి" అని అన్నారు.

### అక్షరాస్యత శాతం ఇంకా వెనుకబాటు

2023 అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత శాతం 67-70%, తెలంగాణలో 72-73% మాత్రమే ఉందని ఆయన వివరించారు. "నేటికీ కొన్ని తెగలు, గిరిజనులు అక్షర జ్ఞానానికి దూరంగా ఉండటం దురదృష్టకరం" అని వ్యాఖ్యానించారు.

### విద్యా హక్కు అమలు లోపం

2010 ఏప్రిల్ 1న విద్య హక్కు చట్టం అమలులోకి వచ్చినా, ఇంకా దేశవ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలు బడి వెలుపలే ఉన్నారని ఉమాశేషారావు గుర్తు చేశారు. "2024-25 నాటికీ 6 నుండి 14 ఏళ్ల మధ్య 11.7 లక్షల మంది పిల్లలు చదువుల వెలుపల ఉన్నారు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం" అన్నారు.

### ప్రభుత్వాల నిర్లక్ష్యం, మీడియా బాధ్యత

"టీవీలు, రేడియోలు, ఎఫ్ఎం చానళ్లలో అవసరంలేని ప్రకటనలు, వినోదం చూపే బదులు అక్షరాస్యత, వయోజన విద్యపై అవగాహన కల్పించాలి. ప్రైవేటు ప్రకటనల కంటే ప్రజల్లో చదువు ప్రాధాన్యం పెంపొందించాల్సిన బాధ్యత మీడియాపై ఉంది" అని సూచించారు.

### వ్యక్తిగతంగా చేసిన కృషి

తన స్వగ్రామంలో 200 మందికి పైగా వయోజనులను అక్షరాసులుగా చేయడంలో భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. అక్షరాస్యతపై నాటకాలు, జానపద గేయాలు రాసి ప్రాచుర్యం పొందారు. జిల్లా స్థాయిలో అవార్డులు, వయోజన విద్య డైరెక్టర్ చేత సన్మానాలు పొందిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

### 'ఈచ్ వన్ టీచ్ ఫైవ్' మహోద్యమం అవసరం

"ప్రతి పౌరుడు కనీసం ఐదుగురి నిరక్షరాస్యులను చదువు నేర్పించాలి. అప్పుడు మాత్రమే సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుంది. స్త్రీ-పురుషుల మధ్య అక్షరాస్యత లోపాలు తొలగాలి. అక్షర జ్ఞానం లేనిదే దేశం అభివృద్ధి చెందదు" అని ఉమాశేషారావు వైద్య పిలుపునిచ్చారు.

## సమాజ సేవలో సిసిఆర్ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్



కామారెడ్డి పట్టణ కేంద్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రామకృష్ణ మఠం హైదరాబాద్ వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది . ఇట్టి మెడికల్ క్యాంపుకు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ కామారెడ్డి డివిజన్ సంస్థ తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పౌర హక్కుల మరియు సమాచార హక్కు చట్ట పరిరక్షణకై నిరంతరం పోరాటం చేస్తూ సమాజ సేవలో కూడా ముందుంటుంది అని సౌత్ జోనల్ ఇంచార్జ్ కరీముద్దీన్ తెలియజేశారు. వరద ప్రభావిత ప్రాంతాలలో మెడికల్ క్యాంపు నిర్వహించడం అలాగే దాదాపు 80మంది బాధితులకు ఆరోగ్య పరీక్షలు చేసి అలాగే మందులు ఇవ్వడం చాలా మంచి విషయం అని ఇట్టి విషయంలో రామకృష్ణ మఠం వారికి కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ నుంచి ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజం రైట్స్ సంస్థ నుండి డిస్టిక్ ఇన్చార్జ్ శ్రావణ్ కుమార్. వసంత్, జాదవ్ మీడియా ఇన్చార్జ్ రాజు , రామకృష్ణ పాలుపంచుకోవడం జరిగింది ..

## సిఐటియు ఆధ్వర్యంలో నూతన జిఎం కు ఘన స్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఏరియా నూతన జిఎం గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాధాకృష్ణ ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిఎం ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, నాయకులు రామగిరి రామస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
08-09-2025


# మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే ఎలాంటి పోరాటానికైనా సిద్ధం

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### పదవి కంటే ప్రజలే ముఖ్యం

మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగితే ఎలాంటి త్యాగానికైనా, ఎలాంటి పోరాటానికైనా వెనుకాడనని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. గట్టుప్పల్ మండలంలో త్రిబుల్ ఆర్ రైతుల సమస్యలపై ఆయన సమావేశమయ్యారు.

### రాజీనామా వల్లే అభివృద్ధి..

"నాకు గట్టి వాడని పేరు ఉంది.. అవసరమైతే కొట్లాడుతాను కూడా. గతంలో మునుగోడు అభివృద్ధికి నిధులు రాకపోవడంతో నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను. ఆ రాజీనామా వల్లే చౌటుప్పల్-నారాయణపూర్ రోడ్డు నిర్మాణం, చౌటుప్పల్‌లో వంద పడకల ఆసుపత్రి, గట్టుప్పల్ మండలం, చండూరు రెవెన్యూ డివిజన్, శివన్నగూడెం రిజర్వాయర్ భూ సంస్కరణలు జరిగాయి" అని గుర్తుచేశారు.



### పదవి కంటే ప్రజలే ముఖ్యం

"నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు. కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగే పనికీ నేను కళ్లెం వేయను. నాకు హామీ ఇచ్చిన మంత్రి పదవి ఆలస్యమైనా పర్వాలేదు. పదవులు, డబ్బులు ముఖ్యం కాదు.. నా ప్రాంత ప్రజలు ముఖ్యం" అని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. త్రిబుల్ ఆర్ భూసంస్కరణల వల్ల నష్టపోతున్న రైతులకు భరోసా ఇస్తూ.. "మీ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నేను మీ వెంట ఉంటాను. అవసరమైతే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాను. మరోసారి చెబుతున్నా ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే ఎంత దూరమైనా వెళ్తా.. ఎంత త్యాగమైనా చేస్తా.. ఎలాంటి పోరాటానికైనా సిద్ధమే" అని హామీ ఇచ్చారు.

# వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గౌరవం

### జయ్యారం గ్రామానికి కీర్తి పతాకం

### గుంటోజు శరత్ చారి, వెల్ది వినోద్ కుమార్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**టైమ్స్ ఆఫ్ వార్త**



జయ్యారం గ్రామం గర్వించదగ్గ ఘనత సాధించింది. వ్యాయామ ఉపాధ్యాయులుగా విశేష సేవలందిస్తున్న గుంటోజు శరత్ చారి, వెల్ది వినోద్ కుమార్ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలుగా ఎంపికయ్యారు. విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి నింపుతూ, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ, క్రీడా రంగంలో అనేక ప్రతిభావంతులను తీర్చిదిద్దడంలో వీరి కృషి విశేషమని అధికారులు అభినందించారు. ఈ అవార్డు గ్రామానికి దక్కిన గౌరవ మని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు వీరిపై అభినందనల వర్షం కురిపిస్తున్నారు. "జయ్యారం పేరు జిల్లా స్థాయిలో నిలిపారు. మా గ్రామానికి నిజమైన గర్వకారణం" అని గ్రామస్తులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

# మండల సిపిఎం స్టడీ సర్కిల్




**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

చింతకాని మండల స్టడీ సర్కిల్ చింతకాని సిపిఎం కార్యాలయం లొజరిగింది . అధ్యయనం-ప్రాధాన్యత సబ్జెక్టు డివిజన్ నాయకులు పాపినేని రామనరసయ్య బోదించారు. స్టడీ సర్కిల్ కి వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు, వత్సవాయి జానకి రాములు, సిపిఎం మండల కార్యదర్శి, రాచబంటి రాము, రౌతు అప్పారావు, కందరబోయిన కొండలరావు,గడ్డం కోటేశ్వరరావు,మడుపల్లి కిరణ్ బాబు, దేశాబోయిన ఉపేందర్, లింగం ప్రభాకర్, మంగు ప్రసాద్,కాంపల్లి శ్రీను, మొదలైనవారు పాల్గొన్నారు.

# జగన్నాధపురంలో గోడ గడియారాల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



జగన్నాధపురం గ్రామంలో బట్టి విక్రమార్క ఫోటోతో ముదిరించిన గోడ గడియారాలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి అందజేస్తూప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించటం జరిగినది.ఈ సందర్భంగా గోడ గడియారాలు అందుకున్న వారు బట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమానికి మండల నాయకులు బందెల నాగార్జున,మధిర నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వేల్పుల అనిల్ కుమార్ ,గ్రామ శాఖ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు, తోటకూరి హరీష్, తన్నీరు పుల్లయ్య, మండేపూడి కిషన్ రావు, తోటకూర నరసింహారావు, సింగు కిషోర్,ముల్లంగి మురళి, గుడిపూడి నరసింహారావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ, గ్రామ ఉపాధ్యక్షులు ఎర్రమాల ప్రసాద్. మైనార్టీ సెల్ అధ్యక్షులు సైదా, అమర్నాథ్. కొత్తపల్లి రామకోటి. తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



చింతకాని మండలం పొద్దుటూరులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో 10న జరిగే సంయుక్త కిసాన్ మోర్చ సదస్సులో ఈ గ్రాము నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు కొండపర్తి గోవిందరరావు ,ఏపూరి రవీందరబాబు ,పావులూరి మల్లికార్జునరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల నాయకులు పదిలం వెంకటనరసయ్య, గ్రామ నాయకులు కోటయ్య, చిన్నవెంకటి, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

రేపల్లెవాడ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, షేక్ మీరా సాహెబ్ 60000,కొమ్మిని వీరలక్ష్మి,33000, గండు సౌజన్య,32000. కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ చెక్కులని వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి శ్రీను,నాగులవంచ సహకార సంఘం వైస్ చైర్మన్ పాలకుర్తి వెంకటేశ్వర్లు ,మాస బోయిన రామారావు, సామినేని శ్రీనివాసరావు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# కామారెడ్డి బీసీ బహిరంగ సభతో కేంద్రం దిగి రావాలి

### 15న జరిగే బహిరంగ సభలో బండి సంజయ్, కిషన్ రెడ్డి నిజస్వరూపం బయట పెడతాం

### కాంగ్రెస్ బడుగు బలహీనవర్గాల పార్టీ, బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తాం

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్



**ట్కైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఈనెల 15న కామారెడ్డిలో జరగనున్న బీసీ బహిరంగ సభతో కేంద్రం తల వంచక తప్పదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. కామారెడ్డి పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాలులో బీసీ బిల్లుపై జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. "బీసీ ఉద్యమానికి ఊపిరి పోసింది సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డిలోనే బీసీ డిక్లరేషన్ ఇచ్చాం.. అదే కామారెడ్డిలో అమలు చేసి చరిత్ర సృష్టించబోతున్నాం" అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, బీజేపీ మెడ వంచిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ మాట నిలబెట్టుకుంది : మహేష్ కుమార్ గౌడ్

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "15వ తేదీన పిసిసి అధ్యక్షుడిగా ఏడాది పూర్తి అవుతుంది. అదే రోజున బీసీ రిజర్వేషన్ అమలు సంబరాలకు సభ ఏర్పాటు చేయమని సీఎం నిర్ణయించారు" అన్నారు. తెలంగాణలో 1930 తర్వాత కులసర్వే జరిగినదీ ఇదే అని చెప్పారు. "బీసీలకు 42% రిజర్వేషన్ ఆపడానికి బీజేపీ కుట్రలు చేస్తోంది. ఆ ఆటలన్నీ బహిరంగ సభలో బట్టబయలు చేస్తాం" అన్నారు.

### కనీవినీ ఎరుగని సభ : మంత్రి పొంగులేటి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "కామారెడ్డిలో జరగబోయే సభ కనీవినీ ఎరుగనిది. ప్రతిపక్షాలు ఎన్ని ఆటంకాలు కలిగించినా, నిజాయితీతో బీసీ బిల్లు ఆమోదించాం" అన్నారు.

### బీసీలకు అండగా కాంగ్రెస్ : సీతక్క, పొన్నం, సురేఖ

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. "నిజాయితీతో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్నాం. బీజేపీ, బీఆర్ఎస్ కుల గణనలో పాల్గొనలేదు" అని విమర్శించారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "బీసీల రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన బిల్లును కేంద్రం అడ్డుకోవద్దు" అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. "కామారెడ్డిలో హామీ ఇచ్చాం.. అమలు చేసి మాట నిలబెట్టుకున్నాం" అని తెలిపారు.

### సభ దద్దరిల్లాలి : మంత్రి వాకాటి శ్రీహరి

మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ.. "కామారెడ్డి సభతో కేంద్రం గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. బీసీల ఐక్యత మరోసారి బుజువవ్వాలి" అని పిలుపునిచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో పిసిసి నేతలు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కార్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మండవలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చిన్న మండవ కాలనీలో మాజీ సర్పంచ్ డోకుపర్తి లక్ష్మమ్మసత్యం బజార్ లో రోడ్డుమీదికి వస్తున్న నీటికి ఇరుగుపొరుగు వారికి వచ్చే సమస్యలకి పరిస్కారం చేసిన గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు. తదుపరి బేస్మెట్ లెవెల్ వరకు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో డోకుపర్తి గోపాలరావు, మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, కాశీమాల సంజీవ రావు, కాశీమాల అశోక్, మోచర్ల హరీష్ బాబు, అమర్లపూడి రాజశేఖర్,జెట్టిశ్రీను గుండ్ల యాకోబు, గుండ్ల నాగేశ్వరావు, మోచర్ల శీలవరాజు, గాజుల కర్ణాకర్, డోకుపర్తి రామారావు, కాశీమాల గణపతి ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులు మోచర్ల మాణిక్యమ్మ, అమడాల రమాదేవి కొండలు, తదితరులు పాల్గొనిఉప ముఖ్యమంత్రి కిధన్యవాదములు తెలిపారు.



# "అమ్మతో అనుబంధం" పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

### ప్రొ.లింబాద్రి మాతృ మూర్తి సంస్కరణ సభలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో ప్రొఫెసర్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మి సంస్కరణ సభలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పాల్గొన్నారు. ప్రొఫెసర్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ లింబాద్రి రచించిన "అమ్మతో అనుబంధం" అనే పుస్తకాన్ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన సందర్భంగా మాట్లాడుతూ పిల్లలపైన తల్లిదండ్రుల ప్రేమ వేల కట్టలేమని, పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా పిల్లలకి నాణ్యమైన విద్య అందించినప్పుడే సమాజంలో వారు సేవ చేస్తారని అని అన్నారు. కొంతమంది డబ్బులు సంపాదిస్తారు కానీ విద్యాబుద్ధులు, జ్ఞానాన్ని సంపాదించలేక పోతారని అన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు, మంచి జ్ఞానాన్ని అందిస్తే వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఇతరులకూ సహాయాన్ని చేయడంలో ముందుంటారని అన్నారు. ప్రొఫెసర్ లింబాద్రి మాతృమూర్తి లక్ష్మి చదువుకోకపోయినా నా పిల్లలు విద్యావంతులు కావాలని దూరదృష్టి తో ఆలోచించి వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించి, రాష్ట్ర విద్యా మండలి చైర్మన్ గా ప్రొఫెసర్ లింబాద్రిని చూడడంలో ఆమెకు ఎంతో సంతోషంగా ఉండేదని అన్నారు. వారి కుటుంబంలో ఉన్న అందరికీ ఉన్నత చదువులు చదివిపించి, రావుట గ్రామానికి జిల్లాకు రాష్ట్రానికి పేరు తెచ్చిందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకి విద్య అందించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. గ్రామంలో చాలా మందిని పెద్దమనుషులను చూస్తామని వారి నుంచి మనము ఎంతో నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లింబాద్రి, డాక్టర్ సుదర్శన్, ఏ ఎం సీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి, నిజామాబాద్ రూరల్ నియోజవర్గ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ప్రొఫెసర్ లింబాద్రి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిర్పూర్ జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయుడు కాసర్లకు రవీంద్ర భారతిలో సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



లయన్స్ క్లబ్ సంస్కృతి ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ప్రముఖ కవి, వ్యాఖ్యాత, సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావుకు రాష్ట్రస్థాయి బెస్ట్ టీచర్ అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధాన కార్యక్రమ గురువందనం కార్యక్రమంలో కాసర్లను లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాసర్ల మాట్లాడుతూ 23 సంవత్సరాల తన ఉపాధ్యాయ జీవితంలో పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థులతో సృజన కార్యక్రమాలు నిర్వహించినందుకు, విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ స్థాయి బహుమతులు సాధించేలా ప్రోత్సహించినందుకు ఈ అవార్డును అందించారన్నారు. కార్యక్రమం నిర్వాహకులు సుజాత సూర్య రాజ్ మాట్లాడుతూ పాఠ్యపుస్తక రచయితగా, తెలుగు ఉపాధ్యాయునిగా పాఠశాలలో గ్రంథాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన బాల సాహిత్య వేత్తగా డాక్టర్ కాసర్ల సేవలు అనితర సాధ్యం అన్నారు. సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కాసర్లను ఎంపిక చేసి ఘనంగా సత్కరించామన్నారు. కాసర్ల చేస్తున్న భాష సేవలను గుర్తించి సిర్పూర్ పాఠశాలకు అన్ని విధాల అండదండలను అందిస్తామని లయన్ సుజాత సూర్య రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్రాంత ప్రభుత్వ కార్యదర్శి లక్ష్మీనారాయణ ఐఏఎస్, లయన్స్ క్లబ్ గవర్నర్లు అమర్నాథ్ రావు, బాబూరావు, సూర్య రాజ్, ఇందూరు ప్రతినిధులు లయన్ జ్ఞానేశ్వర్, లయన్ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
08-09-2025



# పట్టణంలో మరో సైబర్ మోసం...

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నేటి ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చునని, సులభంగా రుణాలు ఇప్పిస్తామని నమ్మించి గుర్తు తెలియని వ్యక్తులు అమాయకులను మోసం చేస్తున్నారని, సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు .పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. పట్టణానికి చెందిన యువకుడు ఆన్లైన్ రుణం పేరుతో డబ్బులు కోల్పోయిన సంఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని 3వ జోన్ చెందిన యువకుడు తన చదువు కోసం 50వేల రూపాయల విద్యార్థి లోన్ కోసం ఆన్ లైన్ లో ఒక వెబ్సైట్లో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ ప్రక్రియలో భాగంగా మోసగాళ్లు అతని ఆధార్, పాన్ కార్డు, ఇతర వ్యక్తిగత వివరాలు సేకరించారు. రుణం ఆమోదం పొందిందని నమ్మించి మోసగాళ్లు వివిధ రకాల చార్జీల పేరుతో విడుతల వారీగా 37,5,00 రూపాయలు చెల్లించమని తెలుపగా, డబ్బులు చెల్లించిన తర్వాత సైతం రుణం మొత్తం రాకపోవడంతో తాను మోస పోయినట్లు యువకుడు గ్రహించి, వెంటనే అప్రమత్తమై సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫోన్ చేసి, ఫిర్యాదు చేశాడు, బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



### సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఈ ఘటన దృష్టిలో ఉంచుకొని ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ సూచించారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బులు సైబర్ నేరగాళ్ల పాలు చేయవద్దన్నారు. వ్యక్తిగత వివరాలు ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా నెంబర్, ఓటిపి వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో గుర్తుతెలియని వ్యక్తులతో పంచుకోవద్దని, ఏ బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఫోన్ లేదా వాట్సాప్ లో మీ వ్యక్తిగత వివరాలను అడగవని సూచించారు. అనుమానస్పద ఎస్ఎంఎస్, ఈమెయిల్ లింకులను క్లిక్ చేయవద్దని, అవి మోసపూరిత వెబ్సైట్ లకు దారి తీయవచ్చునని తెలిపారు. లోన్, ఉద్యోగం,బహుమతి వంటి వాటికోసం ఎవరైనా ముందస్తుగా డబ్బులు చెల్లించమని కోరితే అది మోసమని అనుమానించాలని, నిజమైన సంస్థలు ఎప్పుడు ఎలాంటి వాటికి డబ్బులు అడగవన్నారు. ఏదైనా లోన్ లేదా ఆర్థిక లావాదేవీల కోసం అధికారిక ప్రభుత్వ గుర్తింపు మీద వెబ్సైట్ లను మాత్రమే ఉపయోగించాలని, వెబ్సైట్ అడ్రస్ ను జాగ్రత్తగా పరిశీలించాలని, హెచ్టిటిపిఎస్ తో మొదలైన వెబ్సైట్ లు సురక్షితమైనవిగా భావించవచ్చునన్నారు. ఒకవేళ పొరపాటున సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్ సైట్ లో ఫిర్యాదు నమోదు చేయాలని, లేదా నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానం ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.

# ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా అజ్మత్ ఖాన్‌కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మహమ్మద్ అజ్మత్ ఖాన్ ను జి ఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మగుట్టలోని మున్నూరుకాపు సంఘం ప్రాంగణంలో విద్యా రంగానికి విశేష సేవలందించిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ లోని దాస్ నగర్ లో గల నవ్యభారతి గ్లోబల్ స్కూల్ లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అజ్మత్ ఖాన్‌ను ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా గుర్తించి సన్మానం చేశారు. సొసైటీ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విఠలరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులకు శాలువాలు, జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. అజ్మత్ ఖాన్ గత 21 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ ఎంతో మంది క్రీడాకారులను రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో మెడల్స్ సాధించేలా తీర్చిదిద్దారు. ఇంతటి అరుదైన గౌరవాన్ని అందించినందుకు గాను అవార్డు అందుకున్న అజ్మత్ ఖాన్ జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ నరేష్, నవ్యభారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్, కరస్పాండెంట్ శ్రీదేవి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి ఇస్కాన్ ప్రచారం ఎంతో అవసరం

## అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్




సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి ఇస్కాన్ వంటి ఆధ్యాత్మిక సంస్థల సేవలు ఎంతో అవసరమని, ప్రజలలో ఈర్ష ద్వేషాలు తొలగిపోయి అందరూ ప్రశాంతంగా జీవించాలి అంటే అది కేవలం ఆధ్యాత్మిక మార్గం ద్వారా మాత్రమే సాధ్యమని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వ్యాఖ్యానించారు. శ్రీ భద్ర పౌర్ణమి సందర్భంగా ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భజన కీర్తన ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని, అందుకోసమే మన పెద్దలు కుటుంబ సమేతంగా దేవాలయాలకు వెళ్లాలని చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. భాగవతం, ప్రచారం వల్ల ప్రజలలో మంచి ఆలోచనలు కలగడానికి అవకాశం ఉంటుందని, అందుకే నిరంతరం ఈ పని విరామం లేకుండా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ కేంద్ర సభ్యులు అదనపు కలెక్టర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ అధ్యక్షుడు రామానంద రాయ్ గౌరదాస్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, రాజ్ కుమార్ ప్రభు, రోహిత్ ప్రభు, నితాయి చంద్ ప్రభు, బలరాం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో విశేష సేవలందించిన ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాష్ట్రంలోని విద్యా రంగంలో విశేష సేవలందించిన పలువురు ఉపాధ్యాయులు 2025 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికయ్యారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి విద్యా రంగంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఇందులో భాగంగా,ఎడపల్లి మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికయ్యారు.పోచారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన టి. నరేంద్రకుమార్, ఎడపల్లిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఏ. లక్ష్మీ నారాయణ, రాణాకలాన్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ప్రదీప్ కుమార్ లను ఈ అవార్డులకు ఎంపిక చేశారు.వారి అంకితభావం, నిస్వార్థ సేవలకు గుర్తింపుగా లయన్స్ క్లబ్ రాష్ట్ర నాయకులు వారిని సత్కరించి,అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా అవార్డులు పొందిన ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.వారి కృషి, అంకితభావం తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.



# జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

## అధ్యక్ష కార్యదర్శులుగా బీరెల్లి విజయరావు, బొబ్బిలి నగేష్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా బీరెల్లి విజయరావు, ప్రధాన కార్యదర్శిగా బొబ్బిలి నగేష్ కుమార్ ( బొబ్బిలి నరేష్ రావు), కోశాధికారిగా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుభాష్ నగర్ లోని జిల్లా యువజన క్రీడల శాఖ సిమ్మింగ్ పూల్ ఆవరణలో జిల్లా బాస్కెట్ బాల్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ తెలిపారు. వీరితో పాటు పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపినారు. ఈ ఎన్నికలకు ఒలింపిక్ అసోసియేషన్ నుంచి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నరసయ్య, డి వై ఎస్ ఓ నుంచి మీసాల ప్రశాంత్, రాష్ట్ర సంఘం నుంచి ఫ్రాన్సిస్ అబ్జర్వర్లుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూర్తీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బాస్కెట్ బాల్ క్రీడ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నూతన కార్యవర్గం భవిష్యత్ క్రీడా పోటీల నిర్వహణ కోసం కృషి చేయాలని ఆయన నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బాబురావు, మెట్టు సాంప్సన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ జెడ్‌పిహెచ్‌ఎస్‌కు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మోర్తాడ్ పాఠశాలకు సుమారు రూ.50వేల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్ ను బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. విద్యాదాత, క్రీడా ప్రదాత, అభినవ దానకర్ణ ఏనుగు దయానంద్ రెడ్డికి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి, క్రీడా సామాగ్రి అందచేయడానికి కృషచేసిన బాల్కొండ జడ్.పి.హెచ్.ఎస్ ఫిజికల్ డైరెక్టర్ జెడి రాజకుమార్ కు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ కు ఫిజికల్ డైరెక్టర్ బీ. శ్యామ్, ఉపాధ్యాయులు, గ్రామాబివృది కమిటీ, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తనయా, తన్వికి మెడల్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసనా పోటీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన తనయా నాలె, తన్వి నాలె మెడల్స్ సాధించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 6వ తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసనా స్పోర్ట్స్ కాంపిటీషన్ లో భాగంగా ఇండివిజువల్ ట్విస్టింగ్ బాడీలో తనయ నాలె సిల్వర్ మెడల్ సాధించగా తన్వినాలే లెగ్ బ్యాలెన్స్ ఇండివిడ్యువల్ లో బ్రాంజ్ మెడల్, ఫార్వర్డ్ బెండింగ్ ఇండివిడ్యువల్ రిథమిక్ పెయిర్ లో సిల్వర్ మెడల్ సాధించింది. ఇందులో భాగంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధుల చేతుల మీదుగా మెడల్స్ బహూకరించారు. ఈ సందర్భంగా వారికి శిక్షణ నిచ్చిన యోగ శిక్షకురాలు ఉమా మంజుల, రఘువీర్ అభినందించారు.

# ఎడపల్లిలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం మూసివేత....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఆదివారం చంద్రగ్రహణం కారణంగా, ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం ఉదయం 11:25 గంటల నుండి సోమవారం ఉదయం 7గంటల వరకు మూసివేస్తున్నట్లు ఆలయ ఈఓ వేణు తెలిపారు.ఈ సమయంలో ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలు నిలిపివేయబడ్డాయి.ఆలయ ద్వారాలు మూసివేసి బంధనం చేశారు.సోమవారం ఉదయం 7 గంటలకు ఆలయాల్లో సంప్రోక్షణ,స్వామివారికి అభిషేకం, మంగళహారతి, నివేదన వంటి పూజలు నిర్వహించి ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. అలాగే సోమవారం ఉదయం 9 గంటల నుండి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఆర్జిత సేవలు యథావిధిగా ప్రారంభమవుతాయని భక్తులు ఈ మార్పులను గమనించి సహకరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# అంధకారంలో రోడ్డుపై రాత్రి భోజనం చేస్తున్న విద్యార్థులు

## కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

## ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో మహాత్మా జ్యోతీ భాపులే సాంఘీక సంక్షేమ బాయ్స్ హాస్టల్ నందు విద్యార్థులకు రాత్రి భోజనం పాఠశాల ఆవరణంలో గల రోడ్డుపై చాలీచాలని వెలుతురులో విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ భోజనం పెట్టడం చూసి తల్లిదండ్రులు తీవ్ర అసహ్యం వ్యక్తం చేస్తున్నారు,వెలుతురు లేని ప్రదేశంలో భోజనం పెట్టడం చూస్తే అధికారులకు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు,విద్యార్థులు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ ఉండగా రాత్రి 8 గంటల సమయంలో బయట పెట్టడం ఏమిటని వారు ప్రశ్నించటమే కాకుండా, విద్యార్థులు నైటు కాలకృత్యాలకు వెళ్లాలంటే బయట ఆవరణంలో వీధి దీపాలు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తున్నారు,ఇదే విషయమై ఉపాధ్యాయులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదంటూన్నారన్నారు,వర్షాకాలం కావడంతో రాత్రి వేళల్లో పాములు తేళ్లు సంచరించే అవకాశం ఉందని విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా అధికారుల నిర్లక్ష్యంగా వివరించడం పట్ల వారు తీవ్ర అసహ్యం వ్యక్తం చేస్తున్నారు,మండల కేంద్రంలో ఉన్న ఈ హాస్టల్లో అధికారులు నామ మాత్రంగా పర్యవేక్షణ చేసి వదిలేస్తున్నారని,ఇప్పటికైనా మండల ఉన్నత అధికారులు పర్యవేక్షణ చేసి విద్యార్థులకు సరైన వసతులు అందేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.





TIMES OF VARTHA (08-09-2025)_times of varha main (13-2).qxd 9/8/2025 7:03 AM Page 5



# అన్నదాతల నెత్తిపై కాంగ్రెస్ కత్తి

**వ్యవసాయాన్ని భ్రష్టు పట్టిస్తున్న రేవంత్ సర్కార్**

**యూరియా కొరత సృష్టించి రైతు మెడకు ఉరి**

**ఎక్కడ చూసినా ఎరువుల కోసం క్యూలు**

**అన్నదాతల గోస పట్టించుకోని ప్రభుత్వం**

**ఎరువుల కొరతతో సగానికి సగం తగ్గనున్న పంటల దిగుబడి**

**కాంగ్రెస్ ముష్కర పాలనపై కడవరకూ పోరాడుతాం**

**బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఓట్ల కోసం ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతుల నెత్తిపై కత్తి పెట్టిందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. వ్యవసాయాన్ని భ్రష్టు పట్టిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ ఉద్దేశ్య పూర్వకంగానే యూరియా కొరత సృష్టించి అన్నదాత మెడకు ఉరి బిగించిందని ఆయన ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతులు ఎరువుల కోసం క్యూలు కడుతున్న దృశ్యాలే దర్శనమిస్తున్నా యని ఆయన పేర్కొంటూ అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. ఎరువుల కొరతతో సగానికి సగం పంటల దిగుబడి తగ్గుతుందని రైతుల గగ్గోలు పెడుతున్నా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు ఇవ్వడం చేతకాకపోతే సీఎం రేవంత్ రాజీనామా చేయాలన్నారు. కేసీఆర్ హయాంలో ఎరువుల దుకాణాల వద్ద ఎప్పుడైనా పోలీసులు కనిపించారా అని గుర్తుచేశారు. ఎరువుల బస్తాల కోసం రైతులను లైన్‌లో నిలుచోబెట్టి పాత రోజులను కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. పొద్దున 5 గంటలకే ఎరువుల కేంద్రాల వద్దకు రైతులు వచ్చి చెప్పులు లైన్‌లో పెట్టి వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. యూరియా కొరత సమస్య దేశంలోని ఏ రాష్ట్రంలో లేదని, అది కేవలం తెలంగాణలోనే ఎందుకు వస్తోందని ఆయన ప్రశ్నించారు. నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దన్నారు. కేసీఆర్ హయాంలో యూరియా కొరత లేదని, రైతులకు సకాలంలో సరిపడా యూరియా అందించామని ఆయన గుర్తు చేశారు. వాళ్ల పార్టీ మంత్రులే యూరియా లేదటుంటే, రేవంత్ మాత్రం సరిపడా ఉందని అబద్ధం చెపుతున్నారని ఆయన విమర్శించారు. రోజుల తరబడి లైన్లో నిలబడ్డ రైతులు, మహిళలు కడుపుమండి బూతులు తిడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వినబడట్లేదా అని ఆయన నిలదీశారు. కేసీఆర్ ను, కేటీఆర్ ను తిట్టుడు తప్ప కాంగ్రెస్ కు వేరే పనేలేదన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎట్లుంది? నేడు ఎట్లుంది? అని ఆయన అన్నారు. స్వర్ణ యుగం పోయి మళ్లీ రాతి యుగం వచ్చిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ముష్కర పాలనపై కడవరకూ పోరాడుతామని, తెలంగాణ రైతుల పక్షాన ఎంతకైనా తెగిస్తామని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## కనులవిందుగా బొజ్జగణపయ్య నిమజ్జన శోభాయాత్ర..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో బొజ్జగణపయ్య నిమజ్జన శోభాయాత్ర ఘనంగా, కనుల విందుగా సాగింది. వినాయక చవితి నుండి 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన ప్రజలు శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు గణనాథుడిని భక్తి ఘనతలతో నిమజ్జనం చేశారు. ప్రతిమలను ప్రత్యేక వాహనాల్లో మంగళహారతులు, డప్పు చప్పుళ్లు, డీజే బాణీలు, యువతుల నృత్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుల్లో, గోదావరి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు.

### లడ్డూ వేలం, నృత్యాలతో హోరెత్తిన వాతావరణం



వినాయక మండపాల వద్ద ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప కమిటీలు ఏర్పాటు చేసిన లడ్డూ వేలంపాటలో భక్తులు పోటీపడి కొన్నారు. మహిళలు, యువతులు కోలాటాల్లో పాల్గొని అలరించగా.. యువకులు డీజే పాటలకు డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు.

### గట్టి బందోబస్తు

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. విద్యుత్ శాఖ, గ్రామ సెక్రటరీలు కలిసి ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశారు.

## "త్వరలో బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు"

**ఆర్మూర్ గులాబీ శ్రేణుల్లో నయా జోష్**

**ఫలిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కృషి**



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / ఆర్మూర్

ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ లతో పాటు వివిధ సామాజిక వర్గాలకు చెందిన పలువురు త్వరలో బీఆర్ఎస్ లో చేరనున్నారు. బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి చేరికలపై ఫోకస్ పెట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా ఇటీవల ఆలూరు మండలానికి చెందిన బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు విజయభారతి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా త్వరలో బీసీ వర్గానికి చెందిన రాజశేఖర్ కూడా తన అనుచరులతో మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి సమక్షంలో బీ ఆర్ఎస్ లో చేరనున్నారు. బీఆర్ఎస్ లోకి చేరికల పరంపర పెరగడంతో ఆర్మూర్ గులాబీ శ్రేణుల్లో నయా జోష్ నెలకొంది.

## ధానధర్మ ట్రస్ట్ ద్వారా హనుమాన్ ఆలయానికి మైక్ సెట్ విరాళం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం,పోచారం గ్రామంలోని హనుమాన్ ఆలయానికి మోక్ష ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు8 వేల రూపాయల విలువైన మైక్ సెట్ ను విరాళంగా ఇచ్చారు. ఈ వితరణ ఆదివారం ఆలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ధానధర్మ,మోక్ష ధర్మ ట్రస్ట్ సభ్యులైన వెంకట్, వివాక్ష, సుధా,మల్లికార్జున్,నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆలయ నిర్వాహకులకు, గ్రామస్తులకు మైక్ సెట్ ను అందజేశారు. ఆలయ కార్యక్రమాలు,ఆధ్యాత్మిక ప్రవచనాలకు ఈ మైక్ సెట్ ఉపయోగపడుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంజనీకుమార్,సొసైటీ డైరెక్టర్ నిరడి రవికుమార్, కమ్మ నరేష్,అనిల్,తదితరులున్నారు.

# 'పెన్షనర్లను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు'

**రిటైర్డ్ ఏసిపి గంగారాం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెన్షనర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర, కేంద్ర, ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని రిటైర్డ్ ఏసిపి గంగారాం అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆర్మూర్ ద్వితీయ మహాసభ ఆదివారం ఆర్మూర్ లోని ఎమ్మార్ గార్డెన్స్ లో జరిగింది. ఆర్మూర్ డివిజన్ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకే ఆఫీసులో ఒకరికి పెన్షన్ మరొకరికి పెన్షన్ లేకపోవటం అన్యాయమని, బడ్జెట్ మొత్తం ఉద్యోగుల కోసం పెన్షనర్ల కోసం ఖర్చు పెడుతున్నామని చెప్పటం అన్యాయమని, అది అవాస్తమని అన్నారు.

### ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు కాలేదు.. అధ్యక్షుడు రామ్ మోహన్ రావు

ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు బాబా గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు మాట్లాడుతూ నగదు రహిత వైద్యం అన్ని కార్పోరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో అనుమతించే విధంగా చూస్తామని ప్రభుత్వం అనేకమార్లు హామీ ఇచ్చిందని కానీ ఇంతవరకు పరిష్కారం కాలేదని, లక్షలాది రూపాయలు వ్యక్తిగతంగా ఖర్చు పెట్టుకుని పెన్షనర్లు వైద్యం చేయించుకుంటున్నారని, కానీ ప్రభుత్వానికి కనికరం కలగలేదని ఆయనఆరోపించారు. దాదాపు 40 సంవత్సరాలు ప్రజల కోసం, ప్రభుత్వం కోసం పనిచేసిన వారి చివరి రోజులలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించకపోవడం దుర్మార్గమని వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిల్ నారాయణ అన్నారు. దీనికి తోడుగా కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు డిఏ ఎగ్గొట్టడానికి, పెన్షన్ రివిజన్ లేకుండా చేసేందుకు చట్టం తీసుకొచ్చిందని, వారి దృష్టిలో పెన్షనర్లు ఇంకా ఎందుకు బతికే ఉన్నారని ఆలోచిస్తున్నారని వారన్నారు. జిల్లా నాయకులు హనుమాన్లు మాట్లాడుతూ పెన్షన్ ఖర్చు పెరిగిందని వాటిని తగ్గించాలని ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వము పెన్షనర్లకు చట్టబద్ధంగా రావలసిన డి ఏ లు, పెండింగ్ లో ఉన్నాయని, పే డివిజన్ కమిషన్ ఉసేఎత్తటం లేదని, ఎన్నికల సమయంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు నీటి మీద రాతల్లా మారాయని వారన్నారు. పెన్షనర్ల న్యాయమైనటువంటి హక్కుల కోసం నిజాయితీగా నికరంగా పోరాటం చేస్తున్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, పెన్షనర్ల, ప్రభుత్వ రంగ సంస్థల పెన్షనర్లు హక్కుల కోసం పోరాడుతున్నదని ప్రతి పెన్షనరు ఈ సంఘాన్ని ఆదరించి తీసుకుంటున్న కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఆర్మూర్ ఈ డివిజన్ మహాసభలో జిల్లా నాయకులు జార్జ్, బన్సీలాల్, సాంబశివరావు, రాధా కిషన్, ఆర్మూర్ డివిజన్ నాయకులు సాయన్న, శంకర్, రాజేందర్, లింబ గౌడ్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరఘాట్ నూతన కమిటీ ఏర్పాటు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

రెంజల్ మండలంలోని త్రివేణి సంగమం వద్ద ఉన్న గోదావరి పుష్కర ఘాట్ నిర్వహణ కోసం గ్రామస్తులు ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గోమాషి సుధాకర్ అధ్యక్షుడిగా,మద్నూర్ గంగాధర్ ఉపాధ్యక్షుడిగా,రాధారం నరేష్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. సతీష్, బనగతి శివానంద్ సభ్యులుగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... తమను ఈ బాధ్యతలకు ఎంపిక చేసిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రగ్రహణం అనంతరం సోమవారం ఉదయం 11 గంటలకు నూతన కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు. భక్తులు,గ్రామస్తులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

## ఇందూర్ తిరుపతిగా పేరొందిన జెండా బాలాజీ

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జెండా జాతర సందర్భంగా జెండా బాలాజీ ఆలయంలో నిర్వహించిన జాతర కార్యక్రమంలో అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జెండా బాలాజీ జాతర ఉత్సవాలకు వందేళ్ల ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఇందూర్ జిల్లా ప్రజలు ఇందూర్ తిరుపతిగా జెండా గుడిని కొలువడం ఇక్కడ విశేషం అన్నారు. గోల్ హనుమాన్ వద్ద గల జెండా బాలాజీ మందిరంలో వారం రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించి చివరి రోజు జెండాకు పూజలు చేసి అక్కడి నుండి పులాంగ్ వరకు ఊరేగింపుగా తీసుకొచ్చి జాతరను ఘనంగా నిర్వహించడం అనవయితీగా వస్తుందని అన్నారు. కలియుగ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఇందూర్ జిల్లా మరింత అభివృద్ధి చెందాలని, జిల్లా ప్రజలందరు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ఇప్పకాయల కిషోర్, ఇల్లేందుల ప్రభాకర్, ఎంసాని రవీందర్, గుండ సతీష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

**హై కోర్టు తీర్పు ను అమలు చేయాలి**

**పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్**

**టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా కేంద్రంలోని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన స్వగృహంలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా, ఇటీవల హై కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. మహేష్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ న్యాయమైన డిమాండ్ అని ఖచ్చితంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో 2003 పాత పోరాట సమితి నాయకులు అర్గుల సత్యం, సురేందర్, స్వప్న, విజయ్ కుమార్, రామకృష్ణ, గుత్ప ప్రసాద్, గంగాధర్, విట్టల్, మోహన్, మురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ రాధాకృష్ణమూర్తి ఆకస్మిక మరణం..

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కృష్ణా రావు...**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి డివిజన్ సాయినగర్ బిఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ మల్లంపాటి రాధాకృష్ణమూర్తి ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి... వారి కుటుంబ సభ్యులకి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
08-09-2025
6

# ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

## నిర్విరాగంగా శ్రమించిన జిల్లా పోలీసు యంత్రాంగానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందనలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసిన సందర్భంగా నిర్విరాగంగా శ్రమించిన జిల్లా పోలీసు యంత్రాంగానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదివారము అభినందనలు తెలిపారు.రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలను ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ 11 రోజులపాటు నిద్రాహారాలు మాని విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి చేసినందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలను పూర్తి చేయడానికి జిల్లా యువత, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులు, సహకరించిన సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సంస్కృతి ప్రతి ఏటా కొనసాగాలని కోరారు. అదేవిధంగా 11 రోజులపాటు 24 గంటలు శ్రమించిన పోలీసు సిబ్బంది సివిల్, రిజర్వ్, హోంగార్డ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ వారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా 150 మంది ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ పట్టణం, బోథ్, ఉట్నూర్, ఇచ్చోడ లాంటి ముఖ్యమైన పట్టణాలలో పూర్తిగా విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా పూర్తి అయినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. చివరి రోజు రాత్రింబవళ్లు గణపతి నవరాత్రి ఉత్సవాలలో నిర్విరామంగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు చోటు చేసుకోకుండా గణపతి ఉత్సవాలను పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పెనుగంగ వద్ద ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ , అడిషనల్ ఎస్పీలు సి సమై జాన్ రావు, బి, సురేందర్ రావు,ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తో కలిసి నిమర్జనం ప్రక్రియను వేగవంతం చేసి సిబ్బందికి సూచనలు ఇస్తూ, నిమర్జనం జిల్లాలో పూర్తి చేయడం జరిగింది అన్నారు.

# క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్న మహాలక్ష్మి..

## ఆర్థిక సహాయం చేసిన ఎన్ఆర్ఐ మహారాణా..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో అట్లాంటా తాజ్ కు చెందిన ఎన్ఆర్ఐ జనసైనికుడు యడవల్లి మహారాణా, తమ కుటుంబ సభ్యులు రేవు సునీల్ కుమార్ , యడవల్లి మౌళిమ , సమక్షంలోక్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్న బొండాడ మహాలక్ష్మి కి చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి వీర మహిళా కోఆర్డినేటర్ నాయకురాలు అల్లం శెట్టి భాగ్యలక్ష్మి, కొల్లా శంకర్ , అంజి , శేర్లింగంపల్లి వీర మహిళ నాయకురాలు ద్రాక్షాయిని, జూబ్లీహిల్స్ జనసేన నాయకుడు బండి కల్ల శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

# ధర్యవ్సింగ్ మహరాజ్ ను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

బోథ్ నియోజకవర్గంలోని బజార్ హత్నూర్ మండలంలోని మంజిరం తాండ ధర్యావ్సింగ్ మహరాజ్ ఆదివారము నెరడిగొండ లోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసానికి వచ్చారు . ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మహరాజ్ సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నానక్ సింగ్,సాబ్లే సరిచంద్, సాబ్లే ప్రతాప్, సకారం, జగదీష్, తదితరులున్నారు.



# ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సిర్పూర్ మండల నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఆదివారము ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో అయాన సమక్షంలో పలువూరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిర్పూర్ మండలం వెంట్రావ్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ టుస్సే సంతోష్, దౌలత్ గ్రామ నాయకులతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాయకత్వంలో సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అని వారు అన్నారు.నేడు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చెయ్యాలని ఆయన కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి తాజా మాజీ ఎంపీపీ ఈర్ల సత్యం మాజీ జెడ్పిటిసి సభ్యులు ధోని రవీందర్ ,మాజీ వైస్ ఎంపీపీ సోహెల్ అమ్మద్, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎల్ములే కిషోర్, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సిద్దయ్యను సన్మానించిన డీఈవో

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్యను నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఘనంగా సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా నిజామాబాద్ పట్టణంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిఇఓ అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగుల మధ్య సేవలు అందిస్తూ వారికి విద్యాబుద్ధులు నేర్పించడమే కాకుండా వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న సిద్దయ్య సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. దివ్యాంగులను సైతం ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న ఏకైక సంస్థగా స్నేహ సొసైటీకి గుర్తింపు తెచ్చిన స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్యతోపాటు ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి లను అభినందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి హాజరయ్యారు.

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం...

## జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ రూ.49, 116 కు లడ్డూను దక్కించుకున్నారు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి


గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం 121 డివిజన్ సంగీత్ నగర్ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన తొమ్మిది రోజుల గణేష్ నవరాత్రి వేడుకల్లో విశేష పూజలు అందుకున్న యూత్ అసోసియేషన్ వినాయకుని లడ్డూ వేలం పాటలో తెల్ల హరికృష్ణ రూ.49, 116 కు వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం లడ్డూ ను కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం అసోసియేషన్ సభ్యులు గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా 38 సంవత్సరాల నుంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. గణనాధుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటూ గణేష్ నిమజ్జనానికి సహకరించిన యూత్ సభ్యులందరికీ పెద్దలకు, మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గణేష్ నిమజ్జనం శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో బ్యాండ్ మేళాల తో ఊరేగింపు కొనసాగించారు, ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు...

# గణేష్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

## పలు గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

గణేష్ నవరాత్రులను పురస్కరించు కోని నిమజ్జనం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో కలెక్టర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం రాత్రి దర్శించుకోని ప్రత్యక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణేష్ మండల నిర్వాహకులు శాలువాతో అయనను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అటు తన స్వగ్రామమైన మావల లో ప్రతిష్టించిన గణేష్ మండపాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహారాష్ట్ర డోల్ కళాకారులచే నిర్వహించిన నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించి గణనాథుడి ఊరేగింపులో పాలుగొన్నారు. అటు కెఆర్కె కాలనీ,



దస్నాపూర్ కాలనీల్లో నిర్వహించిన నిమజ్జన శోభాయాత్రలో పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ పండగ అంటేనే చిన్నా పెద్దా, ఊరూ వాడా పండగ వాతావరణం నెలకొంటుందన్నారు. ఎంతో ఇష్టమైన గణనాథుడికి 11 రోజుల పూజల అనంత రం నిమజ్జన కార్యక్రమాన్ని సైతం అంతే వైభవంగా చేపట్టడం మన సంస్కృతికి అద్దం పడుతోందన్నారు. గణపతి ఆశీసులతో ప్రజాలు అన్నిరంగాల్లో సుభిక్ష్యంగా ఉండాలని అకాక్షించారు.

# పోలియో వ్యాధి బారిన పడ్డ బాలునికి వీల్ చైర్ అందజేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

## హోప్ ఆఫ్ హంగర్ ట్రస్ట్, వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు..వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ వారు 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ బ్లాక్ నెంబర్ 79 లో నివసించే యాదగిరి కుమారుడు రుద్రతేజ (15) చిన్నతనం నుండి పోలియో వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న బాలునికి వీల్ చైర్ ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు పోలియో వ్యాధితో బాధపడుతూ నడవలేక కనీసం మాట్లాడలేని స్థితిలో ఉన్న చిన్న పిల్లవాడికి వీల్ చైర్ అందించిన హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హోప్ ఆఫ్ హాంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికి సహాయసహకారాలు అందిస్తూ, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు సిహేచ్.భాస్కర్, వాలి నాగేశ్వరరావు, మజర్, షకీల్ మున్నా, రవీందర్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, సావిత్రి, హోప్ ఆఫ్ హాంగర్ సభ్యులు వెంకటేశ్వరావు, డి.కృష్ణారావు, రవికిరణ్, మీరయ్య, తదితరులు పాల్గొన్నారు..

# కంచి మహేందర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సాగిన శోభాయాత్ర...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఫతేనగర్ బ్రిడ్జ వద్ద గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కంచి మహేందర్ ఆధ్వర్యంలో 11 రోజులు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా పూజలతో 5000 మందికి అన్నదానంతో ప్రతి ఏటా ఫతేనగర్ వాసులకి అందరికీ అష్టైశ్వర్యాలు కలగాలని ఈసారి కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా అత్యంత వైభవంగా ఫతేనగర్ పురవీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అంగరంగ వైభవంగా కంచి మహేందర్ సారథ్యంలో సాగిన శోభాయాత్ర కనులారా తిలకించి పులకించి పోయారు. ముఖ్యంగా మహిళలు దాండియా నృత్యాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ మేరకు పరిసరాల్లో ప్రతి ఇంటికి ఆ గణనాథుని ఆశీర్వాదాలు ఉండాలని బీజేపి నేత కంచి మహేందర్ విశ్వసించారు.

# 36 వేలు పలికిన ఓం యూత్ అసోసియేషన్ లడ్డు...

## కైవసం చేసుకున్న జాల మహేష్ కురుమ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం ప్రతినిధి



రంగారెడ్డి జిల్లా యాచారం మండలం పరిధిలోని ఓం యూత్ అసోసియేషన్ నిర్వహించిన వేలంపాటలో గణపతి లడ్డూ 36 వేలకు జాల మహేష్ సొంతం చేసుకున్నారు. శనివారం జరిగిన వేలం పాటలో ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఈ శోభ యాత్ర కు స్థానిక భక్తులతో గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాలా మహేష్ మాట్లాడుతూ తొమ్మిది రోజులు పూజలు అందుకొని భక్తిశ్రద్ధలతో ఆ గణనాథుని పూజలు అందుకున్న లడ్డు కైవసం చేసుకున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. విఘ్నానాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## భైంసా ఎంసీ చైర్మన్‌కి రాష్ట్ర ఫోరంలో కీలక స్థానం..

**టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫోరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు గౌరవం దక్కింది. భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్‌రావు పాటిల్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెప్టెంబర్ 3న మేడ్చల్‌లోని ప్రైవేట్ హోటల్‌లో జరిగిన రాష్ట్రవ్యాప్తంగా అన్ని మార్కెట్ కమిటీల చైర్మన్‌ల సమావేశంలో నూతన ఫోరం ఏర్పాటైంది. ఈ సందర్భంగా గడ్డి అన్నారం ఎంసీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా, నిజామాబాద్ ఎంసీ చైర్మన్ ముప్పు గంగి రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడిగా, కె. సముంద్రం ఎంసీ చైర్మన్ గంటా సంజీవ్ రెడ్డి సలహాదారుగా ఎన్నుకోబడ్డారు. రైతు సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ మన్ననలు పొందిన షిండే ఆనంద్‌రావు పాటిల్ రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు చేపట్టడం పట్ల జిల్లాలో రైతులు



సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికతో ఆదిలాబాద్ రైతుల సమస్యలు రాష్ట్రస్థాయిలో మరింతగా వినిపించే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గణనాథుని పూజలు..

**టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విఘ్నేశ్వరుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆ గజనాథుని సేవలో ఎల్లప్పుడూ కుమ్మరి సంఘం తరఫున ప్రజలందరిపై అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ వినాయకుని ఆశీస్సులు మనందరిపై ఉండాలని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద వేడుకున్నట్లు తెలిపారు. పది రోజులు నిర్దిష్టగా పూజలు చేసిన ఆ గణనాథుని లడ్డును కైవసం చేసుకున్న వాళ్ల కుటుంబాలను చల్లగా చూడాలని వచ్చే సంవత్సరం నాటికి లడ్డు కైవసం చేసుకున్న వాళ్ళు అంచలంచలుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అవరోధించాలని కుమ్మర సంఘం పెద్దలు తెలిపారు.

# విరుచుకుపడుతోన్న రష్యా- రాత్రికి రాత్రి అతి భీకర దాడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్-7(ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) :** రష్యా-ఉక్రెయిన్ మధ్య సంవత్సరాల తరబడి హెూరాహెూరీగా యుద్ధం కొనసాగుతోంది. 2022 ఫిబ్రవరి 24వ తేదీన ఆరంభమైన ఈ యుద్ధానికి అంతం అనేది ఉండట్లేదు. ఇన్ని రోజులుగా నిరాటంకంగా ఈ రెండు దేశాలు తలపడుతూనే వస్తోన్నాయి. నువ్వా-నేనా అన్నట్లు సాగుతున్న ఈ పోరులో ఉక్రెయిన్‌లోని పలు నగరాలు ధ్వంసం అయ్యాయి. ఈ యుద్ధం లో వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. భారీ స్థాయిలో ఆస్తినష్టం సంభవించింది.అయినప్పటికీ ఏ దేశం కూడా వెనక్కి తగ్గట్లేదు. ఇప్పటికే ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలోని పలు నగరాలు నేలమట్టం అయ్యాయి. వాటిన్నింటినీ రష్యా సైనిక బలగాలు తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. రష్యా సైన్యానికి అంత తేలిగ్గా తలవంచట్లేదు ఉక్రెయిన్. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, ఆస్ట్రేలియా సహా యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు అందిస్తోన్న అత్యాధునిక ఆయుధాలు, యుద్ధ సామాగ్రితో రష్యా దూకుడుకు అడ్డుకట్ట వేయగలుగుతోంది. రష్యా ఆధీనంలో ఉన్న కొన్ని కీలక నగరాలను సైతం విడిపించుకోగలిగింది.తాజాగా భీకరంగా ఎదురుదాడి చేసింది రష్యా. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై భారీ డ్రోన్, క్షిపణి దాడులకు దిగింది.ఈ దాడిలో ఇద్దరు మరణించారు. 11 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడి తర్వాత కీవ్ లో ఓ ప్రధాన ప్రభుత్వ భవనం పైకప్పు నుండి పొగలు వెలువడటం కనిపించింది. అది- కేబినెట్ ఆఫ్ మినిస్టర్స్ భవనం కావొచ్చని అసోసియేటెడ్ ప్రెస్ అంచనా వేసింది. ఇది ప్రత్యక్ష దాడి వల్ల సంభవించిందా? లేదా అనేది స్పష్టంగా తెలియలేదు.ఒకవేళ అది ప్రత్యక్ష దాడే అని తేలితే- రష్యా వైమానిక దాడులను మరింత తీవ్ర తరం చేసినట్టవుతుందని అంచనా వేసింది. ఇప్పటివరకు కూడా రష్యా.. కీవ్ ను తన టార్గెట్ గా చేసుకోలేదు. ఎటువంటి ప్రభుత్వ భవనాలపైనా నేరుగా దాడులు జరపలేదు. పరోక్షంగా అవి పాక్షికంగా ధ్వంసమౌతూ వచ్చాయి. ఇప్పుడు మాత్రం దీనికి భిన్నంగా ఉక్రెయిన్ కేబినెట్ ఆఫ్ మినిస్టర్స్ బిల్డింగ్ పై డ్రోన్లతో దాడులకు దిగడం చర్చనీయాంశమౌ తోంది.ఈ దాడిలో ఇద్దరు మరణించగా, 11 మంది గాయపడినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. మృతుల్లో ఏడాది వయస్సున్న ఓ చిన్నారి కూడా ఉన్నట్లు కీవ్ సిటీ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ టిమూర్ తెలిపారు. ఆ చిన్నారి మృతదేహాన్ని శిథిలాల నుండి రెస్క్యూ సిబ్బంది వెలికితీశారు. అలాగే కీవ్ శివార్లలోని స్వియాటోషిన్ స్కీ, డార్నిట్ స్కీ జిల్లాల్లోని నాలుగు అంతస్తుల నివాస భవనాలపై రష్యా డ్రోన్ శకలాలు పడినట్లు మేయర్ విటాలీ చెప్పారు.రెండు వారాల వ్యవధిలో కీవ్‌పై రష్యా జరిపిన రెండో భారీ డ్రోన్, క్షిపణి దాడి ఇది. శాంతి చర్చలపై ఆశలు సన్నగిల్లుతున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ రెండు దేశాల మధ్య యుద్ధం మరింత తీవ్రమౌ తుందనే అభిప్రాయాలు వ్యక్తమౌతో న్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. రష్యాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోండటం, వ్లాదిమిర్ పుతిన్ కు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ యుద్ధం జోరు పెరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది.



## జనచైతన్య కాలనీలో కొత్త కమిటీ ఎన్నికలు



**టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం ప్రతినిధి**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని జనచైతన్య కాలనీలో ఆదివారం నూతన కమిటీని వాసులు ఏకగ్రీవంగా ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్, కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ హాజరయ్యారు.

ఎన్నికైన నూతన కమిటీ : కాలనీ ప్రెసిడెంట్‌గా అంబోజి అనిత జగదీశ్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎర్రవోతు వెంకటేశ్వర్ రెడ్డి, ఇంద్రావత్ బుజ్జి లక్ష్మణ్‌నాయక్ జనరల్ సెక్రటరీగా, గంగిరెడ్డి వీణ మధుసూదన్ రెడ్డి సెక్రటరీగా, గుండా సునీత శ్రీశైలం, దేంది స్వాతి సిద్ధప్ప రెడ్డి, నారెడ్ల సుష్మా రాజశేఖర్ రెడ్డి జాయింట్ సెక్రటరీలుగా ఎన్నికయ్యారు. సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కోశాధికారిగా, దొంతం లావణ్య చంద్రశేఖర్ రెడ్డి కల్చరల్ సెక్రటరీగా, పల్లా లోహిత్ రెడ్డి, జొన్నాడ జలంధర్ రెడ్డి తదితరులు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎన్నికైన సభ్యులను శాలువాలతో సన్మానించారు.

## భ్రష్టు పట్టిన వ్యవస్థలకు పునరుజ్జీవం

### ధనదాహంతో వైద్యరంగం నిధులు దోపిడీ

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

**అమరావతి,సెప్టెంబర్7:** వైద్య రంగం నిధులను దోపిడి చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ధన దాహాన్ని తీర్చుకున్నారని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా భ్రష్టుపడ్డ.. అనేక వ్యవస్థలను తిరిగి స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీవ్ర కృషి జరుగుతోందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి దాహానికి బలి అయిపోయిన రంగాలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో వైద్యశాఖ తీవ్రంగా దెబ్బతిన్నట్లు- కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. దాని పర్యవసానాలను కోవిడ్ సమయంలో అందరూ ప్రత్యక్షంగా అనుభవించారని చెప్పుకొచ్చారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు రాష్ట్రానికి 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు- చేశారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలలో కేవలం ఐదు కాలేజీలను మాత్రమే తెచ్చారని విమర్శించారు. అవి కూడా నిర్మాణాలు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి అసంపూర్ణంగా వదిలిపోయిన కాలేజీ నిర్మాణాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని స్పష్టం చేశారు. ఇంకా అదనంగా 10 కొత్త మెడికల్ కాలేజీలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వా మోడల్‌లో అభివృద్ధి చేస్తున్నట్లు- తెలిపారు.అయితే.. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని ఊరువాడా డప్పు కొట్టుకుంటున్న జగన్మోహన్ రెడ్డి రూ.8,480 కోట్లకు గాను కేవలం రూ.1,451 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. ఇందులో రూ.975 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందించిందని పేర్కొన్నారు. జగన్ రెడ్డి నియోజకవర్గం పులివెందుల కాలేజీకి రూ.168 కోట్లు- పెండింగ్ వర్క్స్ ఉన్నాయని తెలిపారు. జాతీయ వైద్య మండలి పాడేరు, మార్కాపూరు, మదనపల్లి, ఆదోని, పులివెందుల్లోని కళాశాలల నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేసిందని ఆయన చెప్పుకొచ్చారు.

## క్రేన్ కిందపడి విశ్రాంత ఉద్యోగి మృతి

**రంగారెడ్డి,సెప్టెంబర్7 :** మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ గాయత్రి నగర్‌లో విషాదం చోటు- చేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న విశ్రాంత ఉద్యోగి ప్రసాద్‌బాబు (65) క్రేన్ ఢీకొని మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... డ్రైవర్ నిర్లక్ష్యంగా క్రేన్ నడపడంతో నడుచుకుంటూ వెళ్తున్న ప్రసాద్‌బాబు.. వాహనం ముందు టైరు తగిలి కిందపడిపోయాడు. ఆ తర్వాత క్రేన్ అతనిపై నుంచి తొక్కుకుంటూ వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన జరిగిన వెంటనే డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న మీర్‌పేట్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# ఒక్క వర్షానికే వణికిన వరంగల్..



### వరదనీళ్ళలో చిక్కుకున్న రెండు ఆర్టీసీబస్సులు, ప్రయాణికుల భయాందోళన!

వరంగల్ జిల్లాలో ఈరోజు ఉదయం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. కుండపోతగా వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా వరంగల్ నగరంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. హన్మకొండలోని బస్టాండ్, చౌరస్తాలో చెరువులను తలపిస్తున్నాయి. కొద్దిసేపు కురిసిన భారీ వర్షానికి వరంగల్ లోని లోతట్టు ప్రాంతాలు కూడా జలమయం అయ్యాయి.అండర్ బ్రిడ్జ్ క్రింద నిలిచిపోయిన బస్సులు.. కాపాడిన పోలీసులు వరంగల్ ప్రాంతంలోని అండర్ బ్రిడ్జి కింద భారీగా వరద నీరు చేరుకుంది. దీంతో అండర్ బ్రిడ్జ్ క్రింది నుండి వెళ్లవలసిన బస్సులు రెండు నీళ్లలో నిలిచిపోయాయి. పీకల లోతు నీళ్లు అండర్ బ్రిడ్జి కిందకు చేరుకోవడంతో బస్సులో ప్రయా ణికులు భయాందోళన చెందారు. వెంటనే సమాచారం అందు కున్న స్థానిక పోలీసులు వరద నీటిలో నిలిచిపోయిన బస్సుల నుండి ప్రయాణికులను తాళ్ల సహాయంతో బయటకు తీసుకువచ్చారు.

### తాళ్ళ సహాయంతో సురక్షితంగా బయటకు వచ్చిన ప్రయాణికులు

ఇంతేజార్ గంజ్ ఇన్ స్పెక్టర్ షకూర్ తన సిబ్బందితో కలిసి తాళ్ల సహాయంతో ప్రయాణికులను సురక్షితంగా బయటకు మొత్తం పట్ల తీసుకురావడం పట్ల ప్రయాణికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. బస్సులు వర్షం నీళ్ళలో నిలిచిపోయిన సమయానికి బస్సులో వృద్ధులు, మహిళలు, పిల్లలు ఉన్నారు. వారంతా పోలీసులు వారిని బయటకు తీసుకురావటంతో ఊపిరి పీల్చుకున్నారు.

### ఒక్క వర్షానికే మునుగుతున్న అండర్ బ్రిడ్జ్

ఒక్క వర్షానికే వరంగల్ అండర్ బ్రిడ్జి నీళ్లలో మునిగిపోతుందని, నగరం నడిబొడ్డున అండర్ బ్రిడ్జి కింద నీళ్లు నిలిచి ఉంటే వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని, ఒక్కోసారి ఆ మార్గంలో వాహన రాకపోకలు ఎక్కడికి అక్కడే నిలిచి పోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వర్షం పడితే చాలు అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ఇటువంటి పరిస్థితి ఉంటుందని వారు అంటున్నారు.వరంగల్ అండర్ బ్రిడ్జ్ సమస్య ఎలా పరిష్కారం అవుతుందోఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని, వరంగల్ అండర్ బ్రిడ్జి వరద సమస్యను ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే అండర్ బ్రిడ్జ్ పైన రైల్వే లైన్ ఉన్న కారణంగా దీని విషయంలో ఎలాంటి చర్య చేపట్టాలన్నా రైల్వే అనుమతి కావాల్సిందే. అండర్ బ్రిడ్జ్ క్రింద రోడ్డు ఎట్టు పెంచే అవకాశం లేదు. ఇక నీళ్ళను ఆగకుండా మళ్ళించటానికి ప్రత్యామ్నాయం చూడాల్సిందే.

### ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో

# కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)..



రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. సుప్రీంకోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీ యాంశంగా మారింది.కొన్ని గంట లుగా.. వాడీవేడిగా సాగిన ఈ సమా వేశం ముగిసింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యేలు విడివిడిగా భేటీ అయ్యినట్లు తెలుస్తోంది. అయితే.. స్పీకర్ నోటీసులకు ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వగా.. మిగతా వారూ వివరణ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరో వైపు ఆయా నియోజకవర్గాల అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయిం చాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో గొడవలు, నేతల మధ్య విభేదాలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గ నేతల మధ్య విభేదాల పరిష్కారం బాధ్యతను పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు అప్పగిస్తానని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## ఆ ప్లాన్‌తో ప్రజాక్షేత్రంలోకి కేటీఆర్!

(మొదటి పేజీ తరువాయి)..

వీడిపోయిన ఎమ్మెల్యేలను, వారి నియోజకవర్గాలను లక్ష్యంగా చేసుకొని కేటీఆర్ రంగంలోకి దిగి క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తలను, ప్రజలను కలవబోతున్నట్టు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలలో పట్టు నిలుపుకోవడానికి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో విజయం సాధించడానికి, ఇదే సమయంలో ప్రత్యర్థి పార్టీలకు, కవితకు చెక్ పెట్టడానికి కేటీఆర్ ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. కేటీఆర్ టూర్ ఖరారు.. ఈ నియోజకవర్గాల్లో పర్యటన ఈ క్రమంలోనే ఈనెల 10వ తేదీన కొత్తగూడెం, 11వ తేదీన భద్రాచలం నియోజకవర్గాలలో కేటీఆర్ పర్యటించనున్నారు. అనంతరం సెప్టెంబర్ 13వ తేదీన గద్వాల్ నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఆపై బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇక దసరా పండుగ లోపు వీలైనన్ని ఎక్కువ నియోజకవర్గాలలో పర్యటించాలని పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపాలని భావిస్తున్నారు. ప్రజల నుండి కేటీఆర్ కు స్పందన వస్తుందా? వచ్చే ఎన్నికలకు శ్రేణులను సన్నద్ధం చేయాలని కేటీఆర్ భావిస్తున్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
08-09-2025


## ములుగులో మున్సిపల్ కార్మికుడి ఆత్మహత్య..

### ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనన్న కేటీఆర్



హైదరాబాద్ : ఐదునెలలుగా జీతాలు అందక ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుడు మహేశ్ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని ఆరోపించారు. కార్మి కులకు కనీసం నెలనెలా జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిని తెచ్చినందుకు ముఖ్యమంత్రి, మంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ములుగు నియోజకవర్గంలో జరిగిన ఈ దారుణ ఘటనకు మంత్రి సీతక్కతోపాటు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యులు అని కేటీఆర్ తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, నెలల తరబడి పెండింగ్ పెడితే పేద కార్మికులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి, మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి వెంటనే 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు.. అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. లేకపోతే బీఆర్ఎస్ పక్షాన బాధితుని కుటుంబంతోపాటు, జీతాలు అందని కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## జంపన్నవాగులో ఈతకు వెళ్లి యువకుడి మృతి



హైదరాబాద్ : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని జంపన్నవాగులోకి ఈతకు వెళ్లి కానుగంటి మనీశ్ (23) అనే యువకుడు మృతిచెందిన ఘటన ఆదివారం మధ్యాహ్నం జరి గింది. స్థానికులు, మృతుడి స్నేహితుల కథనం ప్రకారం.. జనగామ జిల్లాకు చెందిన మనీశ్ తన స్నేహితులతో కలిసి మేడారం సమ్మ క్క,సారలమ్మ దర్శనానికి వచ్చారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం స్నేహితులతో కలిసి జంపన్నవాగులో ఈతకు వెళ్లారు.అందరూ వాగులోకి దిగగా మనీశ్ లోతు ఎక్కువ ఉన్న ప్రాంతానికి వెళ్లి అందులో మునిగి గల్లంతయ్యాడు. గమనించిన స్నేహితులు మనీశ్ కోసం గాలించగా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు, ఆర్డీఎఫ్ బృందానికి సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఆర్డీఎఫ్ బృందం మనీశ్ మృతదేహాన్ని గుర్తించి బయటకు తీసింది. మనీష్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## తెలంగాణ హెూం మంత్రి గాఢ నిద్రలో ఉన్నారా..? :



### సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన ఆర్ఎస్పీ

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి నిప్పులు చెరిగారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్యాక్టరీని ముంబై పోలీసులు సీజ్ చేసిన ఘటనపై ఆర్ఎస్పీ స్పందించారు.తెలంగాణ సీఎం, హెూంమంత్రి గాఢ నిద్రలో ఉన్నారా? అవును ఆయన నిజంగానే గాఢ నిద్రలో ఉన్నారని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. హైదరాబాద్ చర్లపల్లిలో మహారాష్ట్ర పోలీసులు నెలరోజులు నిఘా పెట్టి, రూ. 12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న సీక్రెట్ ఫ్యాక్టరీ గుట్టురట్టు చేసేదాక, తెలంగాణ రాష్ట్ర హెూం మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ పోలీసులకు తెలవదంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా తయారైందో ఊహించుకోవచ్చు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.డ్రగ్స్ మాఫియాలో మీ కాంగ్రెస్ నాయకుల హస్తం ఉండకపోతే ఇన్ని రోజులు ఈ దందా నిరంతరాయంగా ఎట్ల జరుగుతది? ఇట్లాంటి దేశ, అంతర్జాతీయంగా డ్రగ్స్ సరఫరా జరుగుతుంటే, మీరేమో ప్రతిపక్ష నాయకుల మీద ఫేక్ కేసులు పెట్టే పనిలో ఉన్నారు? నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణ మరో పంజాబ్‌గా మారకముందే, రాజీనామా చేసి పదవి నుండి తప్పుకోండి అని రేవంత్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

## నాగార్జునసాగర్ జలాశయం 14 గేట్లను ఎత్తి నీటి విడుదల

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగు తుంది. ఎగువ భాగం నుంచి వచ్చిన వరద ప్రవాహంతో జలాశయం నిండుకుండను తలపిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 589.80 అడుగుల వరకు నీరు నిల్వ ఉంది.జలాశయం నీటినిల్వ 312.04 టీఎంసీలకు ప్రస్తుతం 311.44 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్‌కు 1,67,702 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు.

# ట్రంప్‌కు మోడీ మరో షాక్?



● ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 7 : అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసం గించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్య రాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు-ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు- తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



## లంగర్‌హౌస్‌లో కారు బీభత్సం

### . యువతి మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని లంగర్‌హౌస్ ఘోర రో డ్డు ప్రమాదం జరిగిం ది. ఆదివారం తెల్లవారు జామున 4.20 గంటలకు లంగర్‌హౌస్ దర్గా సమీపంలో వినా యక నిమజ్జనం సం దర్భంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న డిటెక్టివ్ ఇన్‌స్పె క్టర్ సత్యనారాయణ వాహనాన్ని ఓకారు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ఓ యువతి అక్కడికక్కడే మృతిచెందింది. మరో



ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. పోలీసు వాహనంలో ఉన్న ముగ్గురు పోలీసులకు స్వంగా గాయాలయ్యాయి. ప్రమా దానికి కారణమై కారులో ఇద్దరు యువకులు, ముగ్గురు యువతులు ఉన్నారు. మ ద్యం మత్తులో ప్రయాణం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కారులో మద్యం సీసా లను స్వాధీనం చేసుకున్నారు. మృతిచెందిన యువతిని కశ్వి (20)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన లంగర్‌హౌస్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

### ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాట కులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ము గిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసు కోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విష యాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు- ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమ య్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18



శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీ యమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమ ణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## మున్సిపాలిటీ కార్మికుడి మృతిపై కేటీఆర్ ఆరా..

● బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

హైదరాబాద్ : ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తూ పెండింగ్ వేతనం రాకపోవడంతో కార్మికుడు మైదం మహేశ్ పురుగుల మందు తాగి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కార్మికుడి మృతిపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరా తీశారు. ఈ మేరకు రెడ్‌కో మాజీ చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మాధవరావుపల్లిలోని మృతుని ఇంటికి చేరుకొని పరామర్శిం చారు. విషయాన్ని కేటీఆర్‌కు ఫోన్‌లో తెలియ జేయగా కేటీఆర్ మృతుని తల్లితో మాట్లాడి మైదం మహేశ్ చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.డబ్బులు లేక బిడ్డ చనిపోయింది..ఈ మేరకు మృతుని తల్లి కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ.. గత 6 నెలలుగా వేతనం రాకపోవడంతో మన స్థాపం చెంది మృతి చెందాడని తెలియజే శారు. తన కొడు కుకు నలుగురు ఆడపిల్లలు ఉన్నారని, గతంలో ఒక పాపకు జ్వరం వస్తే కూడా జీతం రాకపోవడంతో..పైసల కోసం తిప్పలు పడితే ఒక రెండు వేలు మాత్రమే ఇచ్చారని, ఆ సమయంలో అవి సరిపోక బిడ్డ చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా జీతం పైసలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ స్మశానంలో పనిచేయించారని, ఇంట్లో భార్య పిల్లలు, తిండి టికాన లేక అవస్థలు పడ్డారని వాపోయింది.కొన్ని రోజుల క్రితం మరో బిడ్డకు జ్వరం వస్తే బయట రెండు వేల రూపాయలు బాకీ తెచ్చి దవాఖానలో చూపించాడని తెలి పింది. జీతం కోసం తిరిగి తిరిగి బాధకు గురైన నా కొడుకు మున్సిపాలిటీ వాళ్లు స్మశాన వాటిక కోసం ఇచ్చిన గడ్డి మందును తాగి



చనిపోయాడని తెలిపింది. దీంతో కేటీఆర్ మనసు చలించిపోయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ తరపున ముగ్గురు ఆడ బిడ్డలను ఆదుకుంటామని, పార్టీ తరఫున పిల్లల పేర్లపై ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. రెండు రోజుల్లో సతీశ్‌రెడ్డితో సాయం అందిస్తారని అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు ఉండేవా? అని కేటీఆర్ అడిగిన క్రమంలో మహేశ్ తల్లి గతంలో ఇలా జీతం కోసం ఇబ్బందులు పడలేదన్నారు. ఆరు నెలల నుండి తన కొడుకు చేసిన కష్టం, పైసల కోసం గోస పడ్డాడని తెలి పింది. అనంతరం మృతుని అన్న కుమార్తె మైదం జ్యోతి మహేశ్‌తో చనిపోయే ముందు ఎవరు లేని సమయంలో వచ్చి వీడియో తీయించుకున్నారని, నీళ్లు అను కొని మందు తాగినట్లు చెప్పించారని సతీశ్‌రెడ్డి దృష్టికి తీసుకుకెళ్లింది.

## మైలార్‌దేవ్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం..




### ఎగిసిపడ్డ అగ్నికీలలు

హైదరాబాద్: నగర పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో ఆదివారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. టాటానగర్‌లో ఉన్న ఓ పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. అప్రమత్తమైన స్థానికు లు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు కలిసి ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు. దట్టమైన పొగలు కమ్ముకో వడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది

### ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్7: తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది. మంత్రులకు పాలన చేతకాక పోలీసులను ముందు పెడుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ప్రజలనుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా.. కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు. అర్థం లేని కేసులో




అర్ధరాత్రి అరెస్టులు అక్రమం. ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో మాపార్టీ సీనియర్ నాయ కున్ని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గిండ్రు. చట్టవిరుద్ధంగా పోలీసులు నడుచుకోవద్దని హితవు పలికారు. ఇలాంటి ఉద్యమాలు కేవలం కార్యకర్తలను విడిపించుకోవడం కోసమే కాదు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీల్లో మీరు చేస్తున్న మోసాలు ఒకటొకటిగా ఎండగడతామన్నారు. కేసులు మాకు కొత్త కావు..ప్రజా ఉద్యమాలు మొదలైతే.. పోలీసులు కూడా మిమ్మల్ని కాపాడలేరన్నారు. ప్రజల అండ ఉన్నంతవరకు ఇటువంటి కేసులు భయపెట్టలేవని పేర్కొన్నారు. సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలకు మరోమారు చెబుతున్న.. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పొ ద్దు. పోలీస్ అధికారులను చట్ట ప్రకారం పని చేసేటట్టు చూసుకోవాలన్నారు. ఒకపక్క గంజాయి మూకలతో సమాజం తప్పుదోవ పడుతుంది. ముందు వాటిపై దృష్టి పెట్టండి. ఈ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధ యూరియా ఇవ్వడంపై పెడితే బాగుంటుందన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999